తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రఘ్యం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
21 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 76
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తెలంగాణలో ఆరుగురు ఐఎఎస్‌ల బదిలీ

- కొందరికి అదనపు బాధ్యతలు అప్పగింత
- జిహెచ్ఎంసి పూరి కమిషనర్‌గా ఆమ్రపాలి

హైదరాబాద్,

తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు కొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా -మిగతా 2 లో



## కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు

తరంగాలు-హైదరాబాద్,

లిక్కర్ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు వినిపిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వీకి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యనించారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని -మిగతా 2 లో



## కవిత బెయిల్‌పై 27న విచారణ

-22న సమాధానం ఇస్తామన్న ఇడి

న్యూఢిల్లీ

ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 22లోగా సమాధానం ఇస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మంగళవార సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఈడీ, సీబీఐ తరపు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ -మిగతా 2 లో

# పెట్టి తీరుతాం...
# టచ్ చేసి చూడు



- విగ్రహం ఏర్పాటుపై దుమారం
- సచివాలయం ముందు ఏర్పాటుకు నిర్ణయం
- తీవ్రగా తప్పుపట్టిన బిఆర్ఎస్ నేత కెటిఆర్
- రాజీవ్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు
- పెట్టి తీరుతాం..టచ్ చేస్తే అంతేనంటూ సిఎం రేవంత్ హెచ్చరిక

తరంగాలు-హైదరాబాద్,

ప్రస్తుతం తెలంగాణలో విగ్రహాల వార్ నడుస్తోంది. విగ్రహాలకు సంబంధించి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న అధికార కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. -మిగతా 2 లో





## రుణమాఫీలో ఆలస్యం సరికాదు

- వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నముక
- ప్రభుత్వ ఆశయం మేరకు బ్యాంకర్లు సహకరించాలి
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

తరంగాలు-హైదరాబాద్,

రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని -మిగతా 2 లో

## కోల్‌కతా హత్యాచార ఘటనపై సుప్రీం విచారణ



- పని ప్రదేశాల్లో భద్రతపై సిజెఐ ఆందోళన
- ఆందోళనకారులపై బలప్రయోగం సరికాదు
- విచారణకు సంబంధించి స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ, కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో మహిళా వైద్యురాలిపై అత్యాచారం,హత్య కేసుపై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. -మిగతా 2 లో

# రుణమాఫీపై ప్రభుత్వం దోబూచులాట



- 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు బిఆర్ఎస్ పిలుపు
- మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు
- వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు




తరంగాలు-హైదరాబాద్,

రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు -మిగతా 2 లో



## తెలంగాణలో ఐదురోజుల పాటు భారీ వర్షాలు

-ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ
-హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్,

రాబోయే ఐదురోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉత్తర -మిగతా 2 లో

## జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

### సెప్టెంబర్ 17కు వాయిదా వేసిన హైకోర్టు



హైదరాబాద్,

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలన్న పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ కేసులప త్వరితగతిన విచారణ జరపాలని హరిరామ జోగయ్య పిల్ దాఖలు చేశారు. ఇప్పటికే జగన్‌తో పాటు సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాప్రతినిధుల కేసులను -మిగతా 2 లో

## కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

### క్రెడాయ్ సమావేశంలో మంత్రుల స్పష్టీకరణ

హైదరాబాద్,

గతంలో వైఎస్ ప్రభుత్వం చేపట్టిన పనుల వల్లే హైదరాబాద్ అభివృద్ధికి బీజం పడిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. క్రెడాయ్ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వల్లే అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి వచ్చాయి. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ కోసం కందుకూరు వైపు అభివృద్ధిపై దృష్టి పెట్టాం. -మిగతా 2 లో



తరంగాలు — Tharangalu Daily News Paper — RNI. TELTEL / 2022 / 83463

# తెలంగాణలో ఆరుగురు ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)

ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది. హెచ్ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమ్రపాలిని ప్రభుత్వం రిలీవ్ చేసింది. మూసీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాస్తవ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చహత్ బాజ్‌పాయ్, హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి మయాంక్ మిత్తల్‌ను బదిలీ చేసింది.

# కవిత బెయిల్‌పై 27న విచారణ

(మొదటి తరువాయి)

కవీ విశ్వనాథన్ ధర్మాసనానికి తెలిపారు. ఈడీ కౌంటర్ అఫిడవిట్ సిద్ధమవుతోందని, 22లోగా దాఖలు చేస్తామని రాజు తెలిపారు. ఈ మేరకు కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 12న సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థల సమాధానం కోరింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ, ఈడీ వేర్వేరుగా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వం దోబూచులాట

(మొదటి తరువాయి)

అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే.. మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని.. కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురిచేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని.. కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందని అన్నారు. ఇక బ్జడెట్‌లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని తెలిపారు. బ్జడెట్‌లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు తీవ్రంగా మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి.. మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 40? మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ది చేకూరలేదని, క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని మండిపడ్డారు.

# తెలంగాణలో ఐదురోజుల పాటు భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

తమిళనాడు, పరిసర ప్రాంతాలను ఆనుకొని ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉందని తెలిపింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 0.5 కిలోమీటర్ల తక్కువ ఎత్తులో కొనసాగుతుందని, ద్రోణి రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమొరిన్ ప్రాంతం వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్‌తో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 30 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, తో పాటు జగిత్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. హైదరాబాద్ జంట నగరాలతో పాటు యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల, వనపర్తి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, నారాయణపేట, సిద్దిపేటలో భారీ నుంచి అతిభారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరిలో అత్యధికంగా 17 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. భోనగిరిలో 13, నందనంలో 12, వనపర్తి జిల్లా కనాయిపల్లిలో 11.7, శ్రీరాంగాపూర్‌లో 13, జోగులాంబ గద్వాల జిల్లా అయిజలో 13.3, చిన్న తాండ్రపాడులో 12, వెంకటాపూర్‌లో 12.1 సెంటీమీటర్ల వర్షం కురిసింది..

# కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి తరువాయి)

అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐతో చర్చించాం. స్థిరాస్తి వ్యాపారుల సమస్యల్ని మంత్రిమండలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను. భారాస ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది. ఒక్కో సమస్యను తీరుస్తూ వస్తున్నాం. సోనియా ఇచ్చిన తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. స్థిరాస్తి రంగ వ్యాపారులకు అండగా ఉంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. క్రెడాయ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం సంతోషకరమన్నారు. రాష్ట్రాన్ని మరో స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రాకముందు వైమానిక రంగంలో పని చేశాను. హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో పోటీ పడుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. నగరానికి కృష్ణ, గోదావరి జలాలను తీసుకొచ్చిన ఘనత, మెట్రో నిర్మించిన ఘనత కాంగ్రెస్‌దేనని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు

(మొదటి తరువాయి)

ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి.. రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడిందన్నారు. కాంగ్రెస్ నేతలే కేసీఆర్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నారని కేంద్ర మంత్రి చెప్పారు. అభిషేక్ సింఘ్వీ పెద్ద న్యాయవాది, అనుభవజ్ఞుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్‌లో గట్టిగా వాదిస్తారని అనుకున్నా. కానీ తీరా చూస్తే.. లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలి. ఇన్నాళ్ళు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం.. జైలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జైలుకు పంపలేదు? ఎందుకంటే కాంగ్రెస్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు.

# పెట్టి తీరుతాం... టచ్ చేసి చూడు

(మొదటి తరువాయి)

ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్ గట్టిగానే విమర్శలు చేస్తోంది. సమస్యలను పక్కదారి పట్టించే డ్రామాలంటూ బిజెపి మరోవైపు ఎదురుదాడికి తెగించింది. తాము అధికారంలెకి వస్తే సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఘాటు వ్యాఖ్యలు పెనుదుమా రాన్ని రేపుతున్నాయి. కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించు కుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుం టున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా? నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా?. అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు... బిడ్డా.. మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా? బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు.

# కోల్‌కతా హత్యాచార ఘటనపై సుప్రీం విచారణ

(మొదటి తరువాయి)

సూమోటోగా తీసుకున్న కేసును విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు పని ప్రదేశాల్లోనే భద్రత లేకపోయే వారికి సమానత్వం ఎక్కడ వస్తుందని ప్రశ్నించారు. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ.. కోల్‌కతా అత్యాచారం కేసును హైకోర్టు విచారిస్తోందని తెలుసు కానీ ఈ దుర్ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఓ వైద్యుల భద్రతకు సంబంధించిన అంశం కావడంతో సూమోటోగా తీసుకొని విచారిస్తున్నాం అని అన్నారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ కూడా ఆలస్యంగా దాఖలయ్యింది. ఆ ఎఫ్ఐఆర్‌లో హత్య ప్రస్తావన ఉందా?. కేసును ఆత్మహత్యగా చెబుతున్నప్పుడు ప్రిన్సిపాల్ ఏమి చేస్తున్నారనేది అతిపెద్ద ప్రశ్న' అని చీఫ్ జస్టిస్ అడిగారు. దీనిపై విచారణ చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ తన విచారణకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును కోర్టు ముందు ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తు స్థితిని కూడా తెలియజేయాలని సూచించింది. అనంతరం కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే వ్యక్తులపై బలప్రయోగం చేయొద్దని ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. మీడియాలో విమర్శించే వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవద్దని సూచించారు. బాధితురాలి కుటుంబానికి రాత్రి 8.30 గంటలకు మృతదేహం అప్పగించారని తర్వాత 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అది కూడా తండ్రి ఫిర్యాదుపైనేనని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సమయంలో ఏం జరిగిందని సీజేఐ ప్రశ్నించారు. అంతేకాకుండా ఓ గుంపు వచ్చి మెడికల్ కాలేజీని ధ్వంసం చేస్తే పోలీసులు ఏం చేశారని నిలదీశారు. నేరం జరిగిన ప్రాంతానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ మాట్లాడుతూ సమాచారం లేకుండా 10 వేల మంది గుమిగూడినట్టు చెప్పుకొచ్చారు. అసలు ఏంజరిగిందో గురువారం నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో యువ వైద్యుల దుస్థితి గురించి మాట్లాడారు. వాళ్ల పరిస్థితి ఏం బాగాలేదని అన్నారు. వారంతా ఇంటర్న్‌లు, రెసిడెంట్ డాక్టర్లు అన్నింటికంటే ముఖ్యంగా మహిళా డాక్టర్లు అని తెలుసున్నారు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్. యువ వైద్యుల్లో చాలా మంది 36 గంటల పాటు పని చేస్తున్నారని తెలుస్తోంది. అక్కడ కూడా సరైన వసతులు భద్రత లేదనేది సమాచారం.

# రుణమాఫీలో ఆలస్యం సరికాదు

(మొదటి తరువాయి)

నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62? వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు.

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

(మొదటి తరువాయి)

త్వరితగతిన జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని పిటిషనర్ వాదించారు. ఈ క్రమంలో పిటిషన్లపై విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆగస్టు 14న ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే.. కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

# మహిళలు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి, కుటుంబ పురోగతికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ముదిగొండ మండల కేంద్రంలోని ముత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో ఇందిరా మహిళా శక్తి పథకంపై మహిళా సమైఖ్యలకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలకు అద్భుతమైన ప్రతిభ ఉంటుందని, ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటుందని అన్నారు. మహిళాలను కుటుంబానికి శక్తి గా తీర్చిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి రూపకల్పన చేసిందని అన్నారు. మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు, వారి ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించిన మార్కెటింగ్, వ్యాపారం గురించిన సంపూర్ణ అవగాహనను పెంపొందించుకొవాలన్నారు. మహిళా సంఘాలన్ని ఒకే చోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం వంటివి కాకుండా, స్థానిక మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభించుకోవాలని తెలిపారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడం మాత్రమే కాదు, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహాయ సహకారాలతో, ఎలాంటి అపోహలకు తావు లేకుండా జరగాలని, అప్పుడే అద్భుతమైన విజయాలను చవిచూడగల్గుతామని ఆయన అన్నారు. నాణ్యతతో రాజీ పడకుండా, డిమాండుకు తగ్గ పంపిణీ అందిస్తూ వినియోగదారుల ప్రాధాన్యతను చూరగొని వ్యాపారాలను వృద్ధి చేసుకొవాలన్నారు వ్యాపారం కొరకు తీసుకునే ఋణాలను కూడా సకాలంలో చెల్లించాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు అమలులో ఉన్నాయో కలెక్టర్ వివరించారు. మహిళా సంఘాలు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించే వారిని ఆదర్శంగా తీసుకొని మహిళా సంఘాలన్ని సమన్వయంతో ముందుకు సాగాలని, వారి అనుభవం గమనించి, విజయవంతం అవ్వాలని అన్నారు. గంజాయి అనేది ఒక సామాజిక రుగ్మత అని, దాన్ని పూర్తిగా రూపుమాపాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని, మీరు మీ పిల్లలను పెంచే పద్ధతి పై శ్రద్ధ పెట్టాలని అన్నారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేస్తున్న వాటిని ఆదుపు చేయడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ తెలిపారు. అనంతరం ముదిగొండ మండలం, గోకినపల్లి గ్రామంలో ఇందిరా మహిళాశక్తి పథకంలో మంజూరైన యూనిట్ల ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఇందులో ఇందిర ట్రైలరింగ్ & శారీసెంటర్, సోని ఫ్యాన్సీ, ఐస్ క్రీమ్ పార్లర్, సాయి డిజిటల్ ఫోటో & వీడియో స్టూడియో, హెర్ సెలూన్ షాప్ లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, డిపిఎంలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు ప్రభుత్వపరంగా న్యాయం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** భూ నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం-దేవరపల్లి నేషనల్ హైవే దంసలాపురం భూ నిర్వాసితులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి నేషనల్ హైవే ప్రాజెక్టు, నగరాన్ని క్రాస్ చేసి దంసలాపురం మీదుగా వెళుతుందన్నారు. ఇందుకై దంసలాపురం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను నేషనల్ హైవే ప్రతిపాదించి, 1.38 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకుందని అన్నారు. ఇందులో 14 మంది భూములు ఉన్నట్లు, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు ఉన్నట్లు అన్నారు. గతంలోను భూమి కోల్పోయిన వారికి మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి, సాధ్యమైనంత వరకు అన్ని విధాల భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సుస్థిరపాలన, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుంది

**-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్**



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆలోచనా విధానం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

**-రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కూసుమంచి: దివంగత ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ నవభారత నిర్మాణానికి ఎన్నో సంస్కరణలు చేశారని, రాజీవ్ గాంధీ ఆలోచనా విధానం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని.. కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. 1980 తర్వాత సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేసిన గొప్ప నేత అని కొనియాడారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో సరికొత్త పంథాను అవలంబించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసి.. ఆదర్శ పాలన అందించారని తెలిపారు. రాజీవ్ గాంధీ కి జోహార్లు పలుకుతూ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**-రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ పాలన**
**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ**

**తరంగాలు / పాలకుర్తి**
భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 70వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల రాజీవ్గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు లతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశాన్ని ఐటి రంగంలో అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందన్నారు. టెలి కమ్యూనికేషన్, ఐటి రంగాల్లో పెను మార్పులను తీసుకువచ్చారని తెలిపారు. సమాచార విప్లవ పితామహుడిగా రాజీవ్ గాంధీ పేరు సంపాదించుకున్నాడని తెలిపారు. 40 సంవత్సరాలకే భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, దేశంలో విప్లవాత్మక మార్కులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భైరవ్ భార్గవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, పిసిసి మాజీ సభ్యులు గంగు కృష్ణమూర్తి, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాకసోమయ్య, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, మాదాసు హరీష్ గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, బండిపెల్లి మనమ్మ, గాదెపాక భాస్కర్, నాయకులు బానోతు కిషన్ నాయక్, ఏలూరి యాకన్న, వెంకటయ్య, బానోతు రమేష్ నాయక్, తాళ్ల సోమనారాయణ, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**-జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం వైరా:**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా విద్యార్థిని విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారవుతారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా, సిపిఎస్ (గుట్ట బడి) పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి అధ్యక్షతన క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు పాలేటి హరి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, వ్రాసుకోవడానికి అవసరమైన రాత సామగ్రి విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తూ ఆయన మాట్లాడినారు. క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రతి విషయాన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు అడిగి తెలుసుకొని అన్నింటిలో ముందుండే విధంగా కష్టపడి చదవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి మాట్లాడుతూ గతంలో పలు సందర్భాల్లో లయన్స్ క్లబ్ వైరా వారు వివిధ రకాలుగా ఈ పాఠశాలకు ఎంతో ఆప్యాయతతో, ప్రేమతో సేవలందిస్తున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు కోశాధికారి మరికొంటి రాంగోపాల్ మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కోశాధికారి కట్ల సురేష్ ,జి.నాగేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, గృహలక్ష్మి, సునీత, పుష్ప, సైదా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనినారు.

# వరి పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపైన అవగాహన

## -శాస్త్రవేత్తలు దృశ్యశ్రవణ విధానం ద్వారా రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతువేదిక నందు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్నటువంటి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్( దృశ్యశ్రవణ ) విధానం ద్వారా అవగాహన కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల పైన శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది మరియు రైతుల సందేహాలను కూడా అడిగి తెలుసుకుని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు(ఎం) మండల వ్యవసాయ అధికారి బి. అరుణకుమారి, ఆత్మకూరు(ఎం) మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మకూరు(ఎం)క్లస్టర్ చేగురి మనీషా, పల్లెర్ల క్లస్టర్ వి సరిత, ఖప్రాయపల్లి క్లస్టర్ టి సౌమ్య, కూరెళ్ళ క్లస్టర్ కె క్రాంతి కుమార్, పల్లెపహాడు క్లస్టర్ కె శ్రీకర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## నేడే పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం

### -మంత్రి పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :** పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను బుధవారం ఉదయం 10గంటలకు ప్రారంభిస్తున్నట్లు పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట సర్కిల్ బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని మంత్రి పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలియజేశారు. కోచింగ్ క్యాంపు కి పేరు నమోదు చేసుకున్నఅభ్యర్థులు అందరూ సకాలంలో హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి తో పాటు.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి , రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పాల్గొననున్నారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## మా రుణమాఫీ ఏది?

### -నాగులవంచలో బ్యాంకు తీయకుండా అడ్డుకున్న రైతులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :** చింతకాని మండలం నాగులవంచలో రుణమాఫీ కోర్రిలు లేకుండా 2లక్షల వరకు మాఫీ చెయ్యాలని కోరుతూ ఏపీజీవిబి బ్యాంకు తీయకుండా రైతులు అడ్డుకోని తమ నిరసన వ్యక్తం చేశారు. సుమారు గంట పాటు అడ్డుకున్నారు. సొసైటీ సీఈఓ యాలముడి శ్రీనివారావు నచ్చచెప్పేప్రయత్నం చేశారు. అయినప్పటికీ రైతులు అ0దోళన విరమియించక పోవడం తో బ్యాంక్ మేనేజర్ ప్రభుత్వం రుణ మాఫీ అధించిన వెంటనే మీ అకౌంట్స్ లో జమ చేస్తతమని స్పష్టత ఇవ్వడం తో పోలీస్ జోక్యం తో రైతులు తమ అ0దోళన విరమి0చ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, సిలివేరు సైదులు, కొల్లి బాబు, కోలేటి నాగేశ్వరరావు, కొండా గోపి తదితరులు నాయకత్వం వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో సీతంపేట, చిన్నమండవ, తిమ్మినేనిపాలెం, తిరుమలపురం, నాగులవంచ, పాతర్లపాడు, రేపల్లెవాడ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన మందకృష్ణ మాదిగ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విజయ తీరాలకు చేరిన నేపథ్యంలో తొలిసారి భారత మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు ని హైదరాబాద్ లోని వెంకయ్య నాయుడు స్వగృహంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి వెంకయ్య నాయుడు ని సత్కరించారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం పుట్టకముందు నుండే మాదిగలకు జరిగిన అన్యాయాన్ని తన గొంతు ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి వెంకయ్య నాయుడు అన్నారు.ఉదయగిరి ఎమ్మెల్యేగా,బిజేపీ జాతీయ నేతగా,పార్లమెంటరీ నేతగా కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతిగా మాదిగ ప్రజల ఆకాంక్ష నెరవేరడానికి ఎన్ని విధాలుగా తోడ్పాటు అందించాలో అన్ని విధాలుగా తోడ్పాటు అందించారు.దేశ వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు తెలుపడం వెనుక వెంకయ్య నాయుడు తీసుకున్న చొరవనే ప్రధాన కారణం. కేంద్రంలో ఎదురవుతున్న అనేక అడ్డంకులు తొలగిపోవడానికి వెంకయ్య నాయుడు చేసిన కృషి ప్రధాన పాత్ర పోషించింది. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ముందుగా ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఒప్పించింది వెంకయ్య నాయుడనీ ఉన్నారు.అందువల్ల ఈ సుదీర్ఘ కాల ఉద్యమానికి ఎంతో అండదండలు అందించినందుకు మాదిగ ప్రజలు వెంకయ్య నాయుడు ని మరచిపోరని మంద కృష్ణ మాదిగ గారు తెలిపారు.అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం మడమ తిప్పకుండా పోరటం చేసి విజయం సాధించినందుకు మంద కృష్ణ మాదిగ కి వెంకయ్య నాయుడు అభినందనలు తెలియజేశారు.

## ఆలేరులో ఘనంగా రాజీవ్ గాంధీ 80వ జయంతి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి కార్యక్రమాన్ని ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో మంగళవారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఏ ఎజాజ్, ఒకటో వాడు కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, ఎగిడి శ్రీశైలం, నీలం పద్మా వెంకటస్వామి, బీజని భాస్కర్ , మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు దీప, సముద్రాల సత్యం, వల్లెప ఉప్పలయ్య, పోరెల్ల సతీష్, మన్యం సంతోష్, ఆలేటి అనిల్, కాసుల భాస్కర్, రాపోలి విక్రం, కర్రె అజయ్, కొనె మల్లేష్ , రాజశేఖర్, సుధాకర్, ప్రకాష్, ఆలేటి పాండు, తాళ్లపల్లి మహేష్, రాపోలు ప్రకాష్, సుంకరి విక్రమ్, నాగరాజు, చింతల సాయిబాబా, బంజారం రవి, తుంగ కుమార్, చిలుకు యూత్ అధ్యక్షుడు ఉట్కూర్ సురేష్ కిష్టయ్య, కంతి నాగరాజు, సిద్ధులు కురుమ, మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆలేరు మాజీఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మంగళవారం రోజు కుటుంబసమేతంగా తిరిమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి




**తరంగాలు ,ఆలేరు. ఆర్సీ** హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ చిన్నబత్తిని మత్యాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హైదరాబాద్లోని మెట్టుగూడ పరిధిలో గల ఆంథోని చర్చి దగ్గర బాటసారులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మత్యాస్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు ఆర్థిక సహాయం చేస్తున్నామని, ఒంటరి మహిళకు కుట్టుమిషిన్ పంపిణి,భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. వారితో పాటు సొసైటీ సభ్యులు చిన్న బత్తిని ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి . ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, తండ శ్రీశైలం గౌడ్, బత్తిని ఉప్పలయ్య గౌడ్ ,పరకాల అంజయ్య గౌడ్ , తవిటి రాములు, జెన్నాయికోడే యుగంధర్, ఎద్దు వెంకటేశ్వర్లు, కోరే మల్లేశం, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను, మాధ రాంబాబు, బూడిది శేఖర్, తొండల అనిల్ , గుండెగాని కిరణ్,యాస సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాహుల్ గాంధీ 80వ జయంతి వేడుకలు



**తరంగాలు /సంగెం** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు సంగెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగినది....ఈ కార్యక్రమంలో సంగేమ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజుకుమార్, మండల సీనియర్ నాయకులు కందకట్ల నరహరి, పులి సాంబయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, ఆగపాటి రామకృష్ణ, మాజీ సర్పంచులు బొల్ల బోయిన కిషోర్ యాదవ్, కావటి వెంకటయ్య, కోతి సాంబయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు...

## రుణమాఫీ కానీ రైతుల ధరఖాస్తులు స్వీకరించనున్న మండల నోడల్ అధికార్లు

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** రైతుల నుండి పంట రుణమాఫీ కాని రైతుల దరఖాస్తుల స్వీకరణ మరియు పరిష్కారం కొరకు ప్రతి మండలంలో మండల నోడల్ అధికారి మరియు జిల్లాలో జిల్లా నోడల్ అధికారులను నియమించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమకి రుణమాఫీ కానట్లయితే వారి యొక్క బ్యాంక్ లోన్ ఎకౌంటు పట్టదార్ పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలను అప్లికేషన్ తో జత చేసి సంబంధిత మండల వ్యవసాయ అధికారికి/ నోడల్ అధికారికి ఇవ్వవలసిందిగా కోరారు. రెండు లక్షలు రుణము తీసుకున్నట్లయితే రెండు లక్షల కంటే ఎక్కువ ఉన్న పైకము/ డబ్బులు బ్యాంకులో కట్టవలసిందిగా తెలియజేశారు. 09.12.2023 తేదీ నాటికి రెండు లక్షల కంటే ఎక్కువ ఉన్న అమౌంట్ బ్యాంకులో జమ చేసినట్లయితే ప్రభుత్వ0 మాఫీ చేసిన రెండు లక్షల రూపాయలు మీ అకౌంట్లో జమ చేయబడుతుందని తెలిపారు. పంట రుణమాఫీ జిల్లా నోడల్ అధికారి రాజేష్ ఎఓ (టి) 7288878411.సంప్రదించ గలరు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ కార్యాలయం లో రాజీవ్ గాంధీ జయంతి

**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేసారని, వయోజన ఓటు హక్కును 21 ఏండ్ల నుండి 18 ఎండ్లకి తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీ దేనని అన్నారు. టెలికాం, కంప్యూటరైజన్ రంగాలలో రాజీవ్ గాంధీ విశేష కృషి చేసారని, సాంకేతిక రంగ అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే ఉందని, ఆ మహనీయుని ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లాయక్, పండరి, బేకు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, బుచ్చిరెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రాజిరెడ్డి, తౌసీఫ్, జహంగీర్, చోటు, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విషపూరిత జ్వరాల్ని నిర్మూలిద్దాం

### -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



దోమలను నివారిద్దాం ఆరోగ్యాన్ని పెంచుకుందామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం రోజు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ ఉంచడం తోనే దోమలు పుట్టుక జరుగుతుందని,ఇవి మనుషులకు కుట్టడం వల్లే రోగాలు పుడుతాయన్నారు.కావున నీటి నిల్వ లేకుండా చేసి దోమలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు.కాచి వడపోసిన నీరు, వేడి వేడి ఆహారం తీసుకోవాలన్నారు.బయటి ఆహారం విషమని, ఇంటిలో ఆహారం అమృతమన్నారు. గర్భిణులు, పిల్లలు,వృద్ధులు, తీవ్రమైన వ్యాధులు వున్న వారు అత్యంత జాగ్రత్తగా వుండాలన్నారు. జ్వర లక్షణాలు కనిపిస్తే సొంత వైద్యం కాకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అందుకే విషపూరిత జ్వరాల్ని నిర్మూలిద్దామని బీర్ల ఐలయ్య తెలిపారు.

## ఖమ్మం:మద్దులపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం

### -ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

రూరల్ మండలం మద్దులపల్లి వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను వెనుక నుంచి బోలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన యువకుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

## రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు. ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,వరంగల్ ఎంపీ కడియం కావ్య,ఎర్రబెల్లి స్వర్ణ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశానికి సుస్థిరపాలన, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీదే

### -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. లిరాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి



**తరంగాలు/పాలేరు ఆర్సి:-**

కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి. కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి కూసుమంచి మండల మాజీ ఎంపిటిసి మాదాసు ఉపేందర్ కూసుమంచి మండల సీనియర్ నాయకులు హాపీజుద్దిన్ జొన్నలగడ్డ రవికుమార్ బజ్జూరి వెంకటరెడ్డి గుండా దామోదర్ రెడ్డి సెట్రాం నాయక్ పెండ్ర అంజయ్య భానోత్ రవి తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో రైతు నేస్తం కార్యక్రమంలో చీడపీడలపై అవగాహన



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ రైతు వేదికలో ఈరోజు జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో చీడపీడలు, వరి పంటపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నాగమణి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు పాల్గొన్నారు. రైతులకు చీడపీడల నియంత్రణ, సత్వర చర్యలు, మరియు వరి పంటపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు, రైతులు చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్ వెంకటేశ్వర్లు ఆశీర్వాదం వెంకటరెడ్డి మరియు వ్యవసాయ అధికారులు పాల్గొని, తమ సూచనలు పంచుకున్నారు.

## సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం మీట్ ద ప్రెస్ కార్యక్రమం

### -తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో

### -ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో బుధవారం మధ్యాన్నం 12 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో అభినవ అది జాంబవుడు , ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ తో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో జర్నలిస్ట్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## భారత్ బంద్ ను విజయవంతం చేయండి

### -ఖమ్మం టౌన్ మాల మానాడు నాయకుల పిలుపు.



**తరంగాలు /ఖమ్మం టౌన్/**

స్థానిక సంస్థల గట్టయ్య సెంటర్లో మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య ఆధ్వర్యంలో భారత్ బంద్ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే భారత్ బంద్ లో ప్రతి ఒక్కరు ప్రతిమాలబిడ్డ ఈ వర్గీకరణకు నష్టం వాటిల్తున్న వర్గాలని కూడా పాల్గొని బందును విజయవంతం చేసి రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండేలాగా సుప్రీంకోర్టు తీర్పును కొట్టివేసి భారత రాజ్యాంగం ప్రకారం భారత పార్లమెంటరీ వ్యవస్థ ప్రకారం జరగాలి ఏదైనా అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్టే సుధాకర్, తలారి రాధాకృష్ణ ,వీరబాబు, దామల సత్యం, కరాటే వేణు ,దేవదానం, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లను సన్మానించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు అయిన గోకరపు శ్యాం కుమార్,వీరగొని హరీష్,కుడుతాల రమేష్,చేతి శ్రీనివాస్,మెరుగు ప్రతాప్ లకు అవార్డులు వచ్చిన సందర్భంగా వారిని మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు,పాక్స్ చైర్మన్లు మనోజ్ గౌడ్,కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు

## హాపీజుద్దిన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తరంగాలు/పాలేరు ఆర్సి:-**

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ హాఫీజుద్దీన్ పుట్టిన రోజు గురించి తెలుసుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాఫీజుద్దీన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## లక్కాకులమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

ఈనెల 28,29 30 తేదీలలో లక్కాకులమ్మ బ్రహ్మోత్సవాలు నిర్వహించబడునని జాతర వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కమూడి ప్రభుదాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వద్ద రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్ చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కముడీ ప్రభుదాస్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం శ్రావణమాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిత్య పూజలతో మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి దీవెనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు మండలరవి,ఆలయ కార్యవర్గ సభ్యులు మంద శ్రీధర్,రాజా వీరాచారి,రాచర్ల శివ కుమార్,సట్ల శ్రీనివాస్,జనగామ సుధాకర్, బ్రాహ్మణ పెల్లి ప్రభాకర్,శ్రీధర్,ఆకుల రంగయ్య,గుర్రం కొమరయ్య,రాజయ్య,కనకయ్య, వీరస్వామి,మధుకర్,రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసి పర్యావరణాన్ని రక్షించాలి





### -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కీర్తి రైస్ మిల్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు అసోసియేషన్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మార్పులకు, కాలుష్య నియంత్రణ కు ముందుగానే అడ్డుకట్ట వేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించుకున్నాం.. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 వేల మొక్కలను నాటుతామని ముందుకు వచ్చారు .. అందులో భాగంగా ప్రతీ రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటడం జరుగుతుంది . అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత , వర్గ, పార్టీ విబేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి మొక్కలు నాటి భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని కాలుష్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ కు సన్మానం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా న్యాయవాది శామంతుల శ్రీనివాస్ ఇటీవల నియమితులైన సందర్భంగా వరంగల్ కొత్తవాడ పద్మశాలి భవన్ లో మంగళవారం వరంగల్ జిల్లా పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయాలలో రాణించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలిలకు, రాష్ట్ర స్థాయి లో అవకాశాలు కలిపించాలని కొరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోఆర్డినేటర్ వోడ్నాల నరేందర్,కార్పొరేటర్ గుండేటి నరేందర్,మాజీ కార్పొరేటర్ ఎలుగం లీలావతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు,గోషికొండ సుధాకర్,మాటేటి అశోక్,మెరుగు సుభాష్,దాసరి వెంకటేశ్వర్లు,గంజి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎస్‌హెచ్‌ఓ అవార్డు పొందిన ఇరుగు రవికుమార్ కు కాంగ్రెస్ నాయకుల సన్మానం



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వాడపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇరుగు రవికుమార్ ఉత్తమ ఎస్‌హెచ్‌ఓ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును గౌరవనీయ నల్లగొండ జిల్లా ఎస్పీ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గాలం వెంకన్న, బెజ్జం సాయి, దుర్గా ప్రసాద్ మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ వారు రవికుమార్ ని ఘనంగా సత్కరించారు.

## విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మిర్యాలగూడ విద్యుత్ శాఖ అధికారులతో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రతి గ్రామాలు, పట్టణంలోని వార్డులు విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని అదేవిధంగా విద్యుత్ స్తంభాలు గాని, లో వోల్టేజ్ ఉన్న దగ్గర ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో కరెంట్ షాక్ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా రైతులకు 24 గంటలు విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ రీతిగా ప్రతి ఒక్క అధికారులు సిబ్బంది పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ, ఏ డి ఈ లు, ఏఈ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యువతరానికి రాజీవ్ గాంధీ ఒక స్ఫూర్తి దాయకం





### -ఐటి, టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టకు మూలం రాజీవ్ గాంధీ

**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ:**

యువతరానికి రాజీవ్ గాంధీ ఒక స్ఫూర్తి దాయకం అని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యటనశాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అన్నారు. భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి, వరంగల్ ఎంజీఎం కూడలి వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి , ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,శ్రీ కడియం శ్రీహరి , కేఆర్ నాగరాజు , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేటర్లు,మాజీ



కార్పొరేటర్ల తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యటనశాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...21వ శతాబ్దిలో దేశాన్ని కొత్త దిశగా నడిపించి దిశానిర్దేశం చేశారు. దేశ ప్రధానిగా, ప్రతిపక్ష నేతగా యువతరం లో శక్తిమంతమైన మార్పును రాజీవ్ గాంధీ కాంక్షించారు. ప్రపంచంతో దేశం పోటీపడేలా అడుగులు వేశారు. ఆచరణలో నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారు. మానవత్వంతో అభివృద్ధి, ఐక్యతకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన అని అన్నారు. ప్రపంచ దేశాధినేతల ప్రశంసలు అణుబాంబుల ద్వారా మానవాభివృద్ధి సాధించలే మని, శాంతి, స్వేచ్ఛ, సమానత్వం ద్వారా మానవా భివృద్ధి సాధించవచ్చని ఆనాడు యెమెన్లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, టిపిసీసీ కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, ?82.పి ఆనంద్, టీపిసిసి కార్యదర్శి కమలాకర్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, ఎలకంటి రాములు, విజయశ్రీ రజాలీ, చీకటి శారద ఆనంద్, మామిండ్ల రాజు,కాంగ్రెస్ నాయకులు బంక సరళ, కూర వెంకట్, గుంటీ స్వప్న, రహీమున్నిస్సా బేగం, నల్ల సత్యనారాయణ, తౌటం రవీందర్, శివాజీ, బాబా భాయి, మేరీ, జాఫర్, అజ్గర్, వంశి, తక్కలపల్లి మనోహర్, గాండ్ల స్రవంతి, బంక సతీష్ యాదవ్, రవి కిరణ్, లక్ష్మణ్ రాయరపీ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేకేసి రాష్ట్ర వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ పర్యటన



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం డివిజన్ కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, యువజన కార్యదర్శి కొర్ర పిడత సురేష్ యాదవ్, మిర్యాలగూడ యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చిలకల మురళి యాదవ్, గౌరవ సలహాదారు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, కెపి రాజు యాదవ్, చింతల చెరువు లింగయ్య యాదవ్, గంగుల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు ప్రాంతీయ మరియు సామాజిక సమస్యలు చర్చించబడ్డాయి. గంగుల అంజలి యాదవ్ పర్యటన స్థానిక నాయకత్వంతో అనుబంధాలను మరింత బలపరచడానికి మరియు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలకు మరింత పునరుజ్జీవనాన్ని తీసుకురావడానికి కృషి చేసింది.

# దేశ యువతకు రాజీవ్ స్ఫూర్తి రాజీవ్ గాంధీ

**-రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువకులు ఉద్యమించాలి**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్**



తరంగాలున్యూస్ -నర్సింహులపేట
తెలంగాణలో ఐటీ అభివృద్ధికి పునాది వేసిందే కాంగ్రెస్ అని, కానీ.. చరిత్ర తెలియనివారు తాము ఏదో చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకుల రమేష్ మండిపడ్డారు. మంగళవారం నర్సింహుల పేట మండల కేంద్రంలోని చౌరస్తాలో గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మిఠాయిల పంపిణీ పండ్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ మాట్లాడుతూ దేశానికి టెక్నాలజీని పరిచయం చేసి దేశాన్ని అన్ని రంగాల్లో ఆనాడు ముందుకు తీసుకువెళ్లిన ఘనత రాజీవ్ గాంధీకి చెందుతుందని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటే లౌకికవాద రాజకీయాలు చేసి దేశాన్ని మతోన్మాదం నుంచి కాపాడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని వారు తెలిపారు. సందర్భంగా భారాసపై రమేష్ మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాస రోజు రాజశేఖర్ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, బిసి, సెల్ అధ్యక్షులు గుండాల బిక్షం గుండా గాని వెంకన్న గౌడ్ మహబూబ్ ఖాన్, దస్రునాయక్,మండల వర్క్ ప్రెసిడెంట్ రామకృష్ణ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలవాల శ్రీనివాస్ రమేష్ సీతారాం అశోక్ రెడ్డి గౌని యాదగిరి మున్వర్ షఫీ పాషా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ ఉప్పలయ్య వెంకన్న నరేష్ నాయక్ మల్లయ్య వీరన్న నాయక్ శ్రీనివాస్ గౌడ్ చల్ల మధుకర్ రెడ్డి అనిల్ నాయక్ రమేష్ రాజేందర్ నాయక్ సురేష్ నాయక్ ఐలయ్య కాంగ్రెస్ నేతల దోమల యాదగిరి ఉపేందర్ కాసా యాకయ్య ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఆవుల దిలీప్ యాదవ్ గ్రామాల కార్యకర్తలు వీరన్న నరేష్ ప్రతాప్ సోమిరెడ్డి అనిల్ యకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ లాగే బీసీ కులగణన జరిగి తీరాలి

**- జాజుల లింగంగౌడ్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ ,ఎస్సీ లోని అన్ని కులాలకు సమన్యాయం జరగాలని అందరికీ సమానమైన వాటా దక్కాలని మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం నిర్విరామంగా, నిరంతరంగా, రాజీలేకుండా పోరాటం చేసి విజయం సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,ఆత్మీయులు మందకృష్ణ మాదిగ అన్నను ఈరోజు హైదారాబాద్ లోని వారి నివాసంలో కలిసి అభినందించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ 1931 వ సంవత్సరం నుండి 20-08-2024 వరకు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను జరిపి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని బీసీలు కూడా పోరాటం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు బీసీల సుదీర్ఘ పోరాటాన్ని బీసీల ఆకాంక్షలను గౌరవించి కేంద్ర ప్రభుత్వం ఇకనైనా సమగ్ర కులగణను చేపట్టి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వార్డు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ లాగా బీసీల కులగణన జరపాలని జాజుల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ అధికారులతో మరియు ప్లాస్టిక్ కవర్స్ యజమానులతో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్స్ యజమానులతో మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి వ్యాపారస్తులకు మీ ద్వారా ప్లాస్టిక్ కవర్స్ ను తీసుకోవడం జరుగుతుంది. కావున నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధ పట్టణంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్స్ నిషేధించే దిశగా ప్రజలతోపాటు ప్లాస్టిక్ కవర్స్ యజమాన్యులైన మీరు కూడా సహకరించాలని మీ ద్వారా ప్రజలు కూడా తెలిసే విధంగా ప్రచారం నిర్వహించి, మిర్యాలగూడ అభివృద్ధిలో మీరు కూడా పాత్ర వహించాలని ఆయన కోరారు. పర్యావరణానికి ప్రమాదం కాకుండా ఉండేటువంటి క్లాత్ కవర్స్ ని వాడాలని ఆయన సూచించారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు కూడా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు ప్లాస్టిక్ కవర్ యజమానులు పాల్గొన్నారు.

## దేశాన్ని శాస్త్ర,సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేసిన మహానీయుడు

**- రాజీవ్ గాంధీ**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేయూ మొదటి గేట్ వద్ద తెలంగాణ విద్యార్థి,నిరుద్యోగ జేఏసి రాష్ట్ర కన్వీనర్,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్ అధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి,నిరుద్యోగ జేఏసి రాష్ట్ర కన్వీనర్,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్ లు మాట్లాడుతూ ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు,18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించిన మహనీయులు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్, గుండేటి సుమన్,శ్రీనివాస్, రాంబాబు,రాంచందర్,దయాకర్, అరుణ్ కుమార్, విఘ్నేష్,నరేందర్, మూర్తి లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# వీరభద్ర స్వామి దేవస్థానంలో రుద్రహెూమం

**- హాజరైన మంత్రి పొన్నం**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
తెలంగాణలో ప్రసిద్ధి చెందిన భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో రుద్ర హెూమం యాగ్నికులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ నందు శ్రీ స్వామివారికి అత్యంత ప్రీతికరమైన శ్రావణ మాసము,మంగళవారం ను పురస్కరించుకొని శ్రీ వీరభద్ర నక్షత్ర దీక్షల సందర్భంగా అఘోర రుద్ర పాశుపత హెూమం ను వేదోక్తములైన ఆలయ అర్చకులచే అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినది. ఈ అఘోర పాశుపత రుద్ర హెూమమునకు విశిష్ట అతిథి గా తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొనడం జరిగినది. శ్రీ వీరభద్ర స్వామి వారు నిజరూప దర్శనంలో కొలువై వున్నారు. ఆలయ అర్చకులు మొదటగా గణపతి పూజ తో ప్రారంభించి వర్ధిని శివకుంభంలో ఆవాహన చేసి ఆవరణ దేవతార్చన, కుంభ సంస్కారం, లక్ష్మీ గణపతి హెూమం, మూల మంత్రాలు ఆవరణ హెూమాలు అనంతరం అఘోర పాశుపత రుద్ర హెూమం, పంచసూక్త హెూమాలు నిర్వహించి మహా పూర్ణాహుతి, అగ్ని ఉద్వాసన నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి కుంబాభిషేకం, బిల్వపత్రంలచే లక్ష బిల్వార్చన స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించారు. హెూమం పూర్తయిన అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ మహదాశీర్వచనం చేశారు. అఘోర పాశుపత రుద్ర హెూమం నిర్వహించడం వలన లోక కళ్యాణం జరిగి సకాలవర్షములతో రాష్ట్ర అభివృద్ధి, సస్యరక్షణ జరుగునని, ఈ హెూమంలో పాల్గొన్న వారికి సమస్త బాధలు తొలగి సుఖ సంతోషములు సంప్రాప్తించునని పురాణములలో చెప్పబడుచున్నదని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి కిషన్ రావు,ఉప ప్రధానార్చకులు కే రాజయ్య,ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్,వినయ్ శర్మ,సందీప్ కుమార్, వీరభద్రయ్య, శరత్ చంద్ర శివకుమార్ శ్రావణ్, గురు ప్రసాద్, సిబ్బంది రవీందర్ నారాయణరావు రాజేందర్ బిక్షపతి రాజు,నక్షత్ర దీక్షా స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు 21న భారత్ బంద్

**-బంద్ కు ప్రజలు సహకరించాలని మరొకసారి విజ్ఞప్తి..**
**-మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి.**



తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 21న భారత్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి తెలిపారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యస్సీ, యస్టీ ఉపవర్గీకరణ కు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన సుప్రీం తీర్పును నిరసిస్తూ 21వ తేదీన దేశంలోని వివిధ దళిత సంఘాలు అన్ని భారత్ బంద్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. భారత్ బంద్ ను మాల, మాల ఉపకులాల ప్రజలు, ప్రజా సంఘాలు అందరు కలిసి తమవంతుగా ఈ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు, రవాణా సంస్థలు ప్రైవేటు వ్యాపార సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, ఫిల్లింగ్ స్టేషన్లు, సినిమా హాల్ లు స్వచ్ఛందంగా మూసివేసి బందుకు సహకరించాలని కోరారు. జరిగే భారత్ బంద్ కు ఎవరు అంతరాయం కలిగించిన జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. భారత్ బంద్ ని స్వచ్ఛందంగా పాటిస్తారని ఆశిస్తూ, తమ పోరాటానికి సహకరించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఉపసంహరించుకునే అంత వరకు పోరాటం కొనసాగుతుందని చెప్పారు. బందుకు ప్రజలు సహకరించాలని మరొకసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, మాల మహానాడు జాతీయ విద్యార్థి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు రామారావు నాయక్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 22న గ్రేటర్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ కు ఎన్నికలు

**-సెప్టెంబర్ 5 లోపు మెంబెర్ షిప్ తీసుకోవాలి**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,ఎలక్షన్ స్టీరింగ్ కమిటీ కన్వీనర్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
హన్మకొండ నయీమ్ నగర్ లో గ్రేటర్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎలక్షన్ స్టీరింగ్ కమిటి కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ గ్రేటర్ పరది లో ఉన్న దాదాపు 400 ప్రైవేట్ హాస్టల్ లకు సంబందించిన ఎన్నికలు సెప్టెంబర్ 22వ తేది రోజున జరుగుతాయి అని చెప్పారు. ఎన్నికలలో ఓట్ వెయ్యడానికి గ్రేటర్ పరిధిలోని ప్రతి ప్రైవేట్ హాస్టల్ సభ్యులు రూ.1000/- చెల్లించి మెంబెర్ షిప్ సెప్టెంబర్ 5వ తేది లోపు సభ్యత్వం తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 15 రోజు నామినేషన్,నామినేషన్ తిరస్కరణ తేదీ సెప్టెంబర్ 17, ఎన్నికలు సెప్టెంబర్ 22 వ తేదిన జరుగుతాయి. ఫలితాలు కుడా ఆ రోజు ప్రకటించబడుతాయి అని వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ రోజు నుండి గ్రేటర్ పరిధిలో ఉన్న రెండు ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ కమిటిలు పూర్తిగా రద్దు చెయ్యడం జరిగింది. ఈ రోజు సమావేశంలో ఎలక్షన్ స్టీరింగ్ కమిటి సభ్యులు కీర్తి చంద్రమౌళి, మధుసూదన్ రాజ్,బోయిని చంద్రమౌళి,భాస్కర్, పెరుమాండ్ల నాగరాజు,పరుశరామ్,సుమన్, మోడం కవిత,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలూ బాగా చదివి కలెక్టర్, ఎస్పీ కావాలి





**-విద్యార్థుల కు మౌలిక వసతులు అన్ని కలిపిస్తా, మంత్రి పొంగులేటి**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /

ఈరోజు కష్టపడితేనే.. భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉంటారు ˇవిద్యార్థులకు సూచించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డిసున్నంబట్టి ఆశ్రమ పాఠశాల, వసతి గృహం పరిశీలన అశ్వారావుపేట: "పిల్లలూ.. ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి?. మంచిగా చదువుకుంటున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? మేము ఎవరో తెలుసు కదా...? చెప్పండి. మీ సమస్యలు ఏమున్నా పరిష్కరిస్తాం. బాగా చదువుకోండి మరి" అంటూ.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విద్యార్థులతో అన్నారు. మంగళవారం అశ్వారావుపేట మండలం సున్నం బట్టి గ్రామంలో గల ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలను తనిఖీ చేశారు. ప్రాంగణమంతా కలియతిరిగి, వంటగది, విద్యార్థుల గదులు పరిశీలించారు. అనంతరం పిల్లలతో కాసేపు మాట్లాడారు. ఆ వివరాలు ఇలా.

**మీ కలెక్టర్, ఎస్పీ సార్ మాదిరి ఉన్నతంగా నిలవాలి**

మీకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి మీ కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ మాదిరిగా మంచి ఉన్నత స్థానాల్లో ఉండాలని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి సూచించారు. అక్కడున్న ఓ బాలుడు తన పేరు మహేష్ అని చెప్పగా.. నువు పెద్దయ్యాక హీరో మహేష్ బాబు లాగా అవుతావా మరి అని అడగడంతో అక్కడున్న వారంతా నవ్వారు.

**మేమెవరమో తెలుసు కదా..**

అరేయ్ పిల్లలూ.. నేను తెలుసు కదా అని పిల్లలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రశ్నించారు. దీంతో చాలామంది వో.. తెలుసంటూ తలలూపారు. ఆ తర్వాత మంత్రి పొంగులేటి ఎంపీ రఘురాంరెడ్డిని, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను, కలెక్టర్, ఎస్పీలను పిల్లలకు పరిచయం చేశారు.

**ఆ గుగ్గిళ్ళు సరిపోతున్నాయా..?**

**కాసేపు పిల్లలతో సరదా సంభాషణ**

ఈ హాస్టల్లో 110 మంది పిల్లలు ఉంటే ఆ చిన్న గిన్నెలో గుగ్గిళ్ళు ఉడక పెడుతున్నారు.. అవి సరిపోతాయా రా మీకు..? అంటూ మంత్రి పొంగులేటి ప్రశ్నించడంతో అక్కడున్న పిల్లలు.. పెద్దలు సరదాగా నవ్వుకున్నారు. చికెన్ ఎప్పుడు పెడుతున్నారు.. భోజనం బాగుంటుందా.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అంటూ మంత్రి, ఎంపీ ప్రశ్నించారు.

**మాకు బెడ్ షీట్లు, బంగాళదుంప కూర కావాలి**

తమకు బెడ్ షీట్లు, పరుపులు లేవని.. అందరికీ పూర్తిస్థాయిలో అందలేదని విద్యార్థులు మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ఎదుట వాపోయారు. దీనికి మంత్రి, ఎంపీ స్పందిస్తూ తప్పకుండా ఈ సమస్యలు పరిష్కరిస్తామని..మీరు బాగా చదువుకోవాలి అని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సదా ప్రజాసేవలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ తరంగాలు

కుత్బుల్లాపూర్ లోని మ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## కూకట్ పల్లి లో రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు



కూకట్ పల్లి తరంగాలు

దేశంలో ఆధునిక సాంకేతికతకు, ఐటీ రంగానికి ఆధ్యుడు రాజీవ్ గాంధీ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కెపిహెచ్బి కాలనీ ఫార్మల్ వద్దనున్న రాజీవ్ గాంధీ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు అక్కడ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మూసాపేట మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పిసిసి కార్యదర్శి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు దేశం కోసం ప్రాణాల సైతం పణంగా పెట్టారన్నారు రాజీవ్ గాంధీ చూపిన బాటలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఏ బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , తూము వేణు, పుష్ప రెడ్డి , డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజు పుత్ ,ప్రవీణ్, మధు గౌడ్, మొయినుద్దిన్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, ప్రసన్నకుమార్, సంజీవరావు, మేకల మైకల్ ,ఫణి కుమార్ పొడుగు అప్పారావు, గంధం రాజు, శివచౌదరి, బచ్చు మల్లి రజిత రేష్మ సంధ్యా జ్యోతి వనజ స్వరూప జోజమ్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో వైద్య విద్యార్థిని పై జరిగిన హత్యాచారం చేసి హత్యకి గురిచేసిన దుండగులను వెంటనే శిక్షించాలి అంబేద్కర్ సెంటర్లో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె వి పేస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మహిళలపై మైనర్ బాలికలపై దళితులపై హత్యాచారాలు దాడులు నిరంతరం ఎక్కువగా కొనసాగుతున్నాయే తప్ప అరికట్టే దాంట్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన అన్నారు.గత సంవత్సరం క్రితమే మణిపూర్ సంఘటన మరిచిపోక ముందే కలకత్తాలో వైద్య విద్యార్థిని మౌనిత విద్యార్థిపై అత్యాచారం చేసి హత్య గావించడం దేశ ప్రజలలో చాలా ఆవేశాన్ని ఆలోచనని కలగజేస్తుంది ప్రజలందరూ ఆడపిల్లలని కాపాడుకోవడం ఎలా అని ఆలోచనలు ఆందోళనలు పడుతున్న పరిస్థితులు




కనబడుతున్నాయి ప్రభుత్వాలు మాత్రం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఎన్ని నిర్భయ దిశ చట్టాలు అమల్లో ఎంతవరకు సాధ్యపడకపోవడం ఆడపిల్లల జీవితాలు ముందుకు సాగడం బయటికి వెళ్లిన ఆడపిల్లలు ఇంటికి తిరిగి రావడం తల్లిదండ్రులకి ఒక సమస్యగా మారింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం లోనే ఒక మార్పు రావాలి మార్పు ప్రతి మనిషి స్వేచ్ఛగా సమానత్వంగా తిరిగే జీవించే పరిస్థితులని భారత రాజ్యాంగం లో ఉన్న ప్రతి ఒక్క హక్కుని కాపాడే విధంగా ప్రజల చైతన్యవంతులను చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి అప్పుడు మాత్రమే ప్రతి పౌరునికి పౌరురాలికి ప్రతి మహిళకి రక్షణ ఉంటుంది అలాగే చదువుకున్న విద్యావంతులకే రక్షణ లేకుంటే మామూలు ప్రజలకి ఎలాంటి రక్షణ ఉంటుందని ఆయన డిమాండ్ ప్రశ్నించారు. తక్షణమే నిందితులను శిక్షించాలని శిక్షించని యెడల భవిష్యత్తులో అనేక రకాల ఆందోళన పోరాటాలని ప్రజల మద్దతుతో నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపి స్ జిల్లా ఉపాధ్యక్షులు,దూడపాక రాజేందర్ జిల్లా కమిటీ సభ్యులు హర్షం రాంకీ దాసరి నరేష్ రేణిగుంట్ల చందర్ చిన్నయ్య సతీష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాను ఆపొద్దు!

**-సీఎం రేవంత్ మీ మంత్రులనూ వదలొద్దు**
**-నిజమైన పేదలను ఆదుకోవాలి**
**-ఏదో కారణంతో ఆపితే ప్రజలు తిరగబడతారు**
**-జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ**



హైదరాబాద్ తరంగాలు

హైదరాబాద్ లోని చెరువులను, శిఖం భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన భూ బకాసురులు, రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఏ మాత్రం వదలొద్దని, చేపట్టిన ఆపరేషన్ హైడ్రాను ఆపొద్దని, ఏదో కారణం చూపి సర్కారు ఆపితే ప్రజలు తిరగబడతారని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. అదే విధంగా ప్రజలకు మోసపూరితంగా అమ్మి సొమ్ము చేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులతో వారికి డబ్బు తిరిగి ఇప్పించాలని, అమాయకంగా ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న ఆధారం లేని పేదలు ఉంటే ఇంటికి ఇల్లు మరో చోట అదే విలువతో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రోజు హైదరాబాదులోని మెట్టు గూడలో ఉన్న పార్టీ కార్యాలయంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్ లతో కలిసి కేఎస్ఆర్ గౌడ మాట్లాడుతూ చెరువుల ఆక్రమణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు ఉన్నా విడిచి పెట్టవద్దని అన్నారు. "కొంత హంగామా చేసి బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి ఫండ్ సేకరించి రానున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికల కోసం కాంగ్రెస్ అధిష్టానానికి పంపే కార్యక్రమంలో భాగమే ఇది అని విమర్శలు వస్తున్నాయి. మధ్యలో ఆపితే అదే అని ప్రజలు భావిస్తారు. న్యాయ పరంగా ఏదైనా అడ్డంకి వస్తే ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుని ముందుకు పోవాలి. చెరువులను సరిచేస్తేనే హైదరాబాద్ కు జీవం ఉంటుంది. అలాగే కబ్జాలకు సహకరించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలి. నిజమైన పేదలకు ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలి. సీఎం రేవంత్ సర్కారు మోసం చేస్తే ప్రజల తరపున జై స్వరాజ్ పార్టీ ఉద్యమం చేస్తుంది" అని కేఎస్ఆర్ గౌడ అన్నారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడెం బిక్షపతి, జై స్వరాజ్ పార్టీ పార్టీ నాయకులు గూడెం రాజ్ కుమార్, నవీన్, గ్యారా సుధాకర్, ఈ. రాజు, ఎస్. అంజయ్య, జే. కుమార్, జీ. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులను నిరసిస్తూ పోతంగల్ బంద్

**-క్యాండిలతో శాంతియుత ర్యాలీ**



కోటగిరి / పోతంగల్ తరంగాలు

బంగ్లాదేశ్లో ఉన్న హిందువులపై దాడు లను నిరసిస్తూ హిందు సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పోతంగల్ బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. హిందు సంఘాలు, వివిధ సామాజిక సంఘాలు, పలు పార్టీల నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. వ్యాపారుల సముదాయాలు, విద్య సంస్థలు, స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా సాయంత్రం మండల కేంద్రంలో శాంతి యుత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులతో అంగడి బజార్ నుండీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, బంగ్లాదేశ్ అల్లర్లలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. తక్షణమే హిందువులపై దాడులు ఆపాలని, ఆదేశ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కోల్కతాలో విధుల్లో ఉన్న డాక్టర్పై అత్యాచారం చేసి, హతమార్చిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ప్రకాష్ పటేల్, వర్ని శంకర్, రమేష్ సెట్, బజరంగ్, గంధపు రాజు, పబ్బ శేఖర్ మక్కయ్య, మోహన్, గంట్ల రవి ప్రశాంత్ సెట్, ఓమన్న పటేల్, బజరంగ్ దత్తు, తదితరులు ఉన్నారు.

## బిజినెస్

# రిలయన్స్-స్టార్ విలీనం.. ప్రత్యర్థులను దెబ్బ తీస్తాయంటూ సీసీఐ హెచ్చరికలు..

రిలయన్స్ అనుబంధ మీడియా సంస్థలో దేశీయ ఎంటర్ టైన్ మెంట్ సంస్థ వాల్ట్‌డిస్నీ స్టార్ ఇండియా విలీనంపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే క్రికెట్ మ్యాచ్ ప్రసార హక్కులు పొందిన రిలయన్స్ అనుబంధ వయాకాం సంస్థలో వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా విలీనం వల్ల ఇతర సంస్థల మధ్య పోటీ వాతావరణాన్ని దెబ్బ తీస్తుందని సీసీఐ వర్గాలు అనుమానిస్తున్నట్లు తెలిసింది. రెండు సంస్థల విలీన ప్రక్రియపై ఎందుకు దర్యాప్తునకు ఆదేశించకూడదో తెలుపాలని రిలయన్స్, డిస్నీ సంస్థలను సీసీఐ అధికారులు ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విషయమై రిలయన్స్, డిస్నీ, సీసీఐ అధికారికంగా స్పందించలేదు. సీసీఐ వర్గాలు మాత్రం ఈ ప్రక్రియ చాలా కాన్ఫిడెన్షియల్ అని చెప్పాయి. 'సీసీఐకి క్రికెట్ ప్రసార హక్కులే అతిపెద్ద సమస్య' అని ఆ వర్గాల కథనం. రిలయన్స్ అనుబంధ ఎంటర్ టైన్ మెంట్ సంస్థలో వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా విలీనం తర్వాత ఏర్పాటయ్యే సంస్థలో మెజారిటీ వాటా ముకేశ్ అంబానీకే ఉంటుంది. దీనివల్ల కోట్ల డాలర్ల విలువైన క్రికెట్ ప్రసార హక్కులు గల రిలయన్స్.. అడ్వర్టైజర్లపై ఆధిపత్యం, ప్రైసింగ్ పవర్ మీద నియంత్రణ సాధిస్తుందన్న అనుమానాలు ఉన్నాయని సమాచారం. గత ఫిబ్రవరిలో రిలయన్స్, వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా విలీన ఒప్పందం ప్రకటించాయి. విలీనంతో కొత్తగా ఏర్పాటయ్యే అతిపెద్ద వినోద సంస్థ.. 120 టీవీ చానెళ్లు, రెండు స్ట్రీమింగ్ సర్వీసులతో సోనీ, జీ ఎంటర్ టైన్ మెంట్, నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి సంస్థలతో పోటీ పడుతుంది. దీన్ని సునిశితంగా పరిశీలించాల్సి ఉందని సీసీఐ నిపుణులు చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ విషయమై నెల రోజుల్లో సమాచారం.

## తక్కువ వడ్డీపై కార్ల రుణాలు.. ఇవీ డిటైల్స్..!



ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్పేసియస్ గా ఉండే ఎస్ యూవీలు, ఎంపీవీలు, హ్యాచ్ బ్యాక్ మోడల్ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. అయితే, అత్యధికులు బ్యాంకు రుణాలు తీసుకుని కార్లు కొనుగోలు చేస్తున్నారు. సేఫ్టీ, సెక్యూరిటీతోపాటు రోజువారీ ప్రయాణానికి అనువుగా తమకు కంఫర్టబుల్ గా ఉండే కార్లు కొనుగోలు చేస్తున్నారు. కార్ల కొనుగోలుదారులకు బ్యాంకులు తక్కువ వడ్డీరేట్లకే రుణాలిస్తున్నాయి. భారతీయ పౌరుడై ఉండి 18 ఏండ్ల పై వయస్సు గల వారు కారు లోన్ తీసుకోవచ్చు. నెలకు రూ.26 వేల ఆదాయం గల వేతన జీవి అయినా, స్వయం ఉపాధిపై జీవించే ప్రొఫెషనల్, వ్యాపారులు కార్ల రుణాలు తీసుకోవచ్చు. ఆధార్ బేస్డ్ ఈ-కేవైసీ లేదా వీడియో కేవైసీ పూర్తి చేయాలి. మంచి సిబిల్ స్కోర్ ఉన్న వారికి రుణ పరపతి లభిస్తుంది. కారు కొనుగోలుకు అవసరమైన పత్రాలు పూరించి డౌన్ పేమెంట్ చేస్తే.. మీ అర్హతను బట్టి రుణం మంజూరు అవుతుంది. బ్యాంకులు గరిష్టంగా ఐదేండ్ల గడువుతో రూ.5 లక్షల వరకూ రుణాలిస్తాయి. తదనుగుణంగా రుణం చెల్లింపునకు నెలవారీ ఈఎంఐ ఖరారు చేస్తాయి. ఇంటి రుణ గ్రహీతలకు, కార్పొరేట్ వేతన జీవులకు 0.25 శాతం వడ్డీ రేటు రాయితీ లభిస్తుంది. 800లకు పైగా సిబిల్ స్కోర్ గల వారికి 0.50 శాతం వడ్డీ రాయితీ. 750-799 మధ్య సిబిల్ స్కోర్ ఉన్న వారికి 0.25 శాతం వడ్డీ రాయితీ లభిస్తుంది. పీఎస్బీ అప్నా వాహన్ సుగం గల వారికి ప్రాసెసింగ్ ఫీజులో 50 శాతం వరకూ చార్జీ రాయితీ. ఈ నెల 14న వివిధ బ్యాంకుల నుంచి లభించిన సమాచారం మేరకు కార్ల రుణాలపై వడ్డీ, ప్రాసెసింగ్ ఫీజు, ఈఎంఐ వివరాలు తెలుసుకుందామా..!

## హీరోను పక్కకు నెట్టేసిన హోండా సైకిల్స్.. 13 ఏండ్ల తర్వాత ఫస్ట్ టైం..!

ద్విచక్ర వాహనాల మార్కెట్లో ఇప్పటి వరకూ అత్యధిక మార్కెట్ వాటా గల హీరో మోటో కార్ప్ వెనక బడింది. ద్విచక్ర వాహనాల విక్రయంలో హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా మొదటి స్థానంలోకి వచ్చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూలై మధ్య కాలంలో అమ్ముడైన ద్విచక్ర వాహనాల్లో హోండా ముందు వరుసలో నిలిచింది. గత నాలుగు నెలల్లో హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా 18.53 లక్షల యూనిట్లు విక్రయించింది. హోండా కంటే హీరో మోటో కార్ప్ సుమారు 21,653 యూనిట్లు వెనుకబడి ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) నివేదించింది. విదేశాలకు మోటారు సైకిళు ,, స్కూటర్ల ఎగుమతితో కలుపుకుంటే రెండు సంస్థల మధ్య తేడా 1.3 లక్షల పై చిలుకే. దీనిపై స్పందించడానికి హీరో మోటో కార్ప్, హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా అధికార ప్రతినిధులు నిరాకరించారు. 26 ఏండ్ల సుదీర్ఘ భాగస్వామ్యం తర్వాత 2011 జనవరిలో హీరో మోటో కార్ప్, హోండా మోటార్స్ (జపాన్) విడిపోవాలని నిర్ణయించుకున్నాయి. 2011కి ముందు రెండు కంపెనీల భాగస్వామ్యంతో హీరో హోండా అనే కంపెనీ ఉండేది. త్వరలో పండుగల సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో తాజా గణాంకాలు ఆయా సంస్థల విక్రయాలపై ప్రభావం చూపుతాయని ఆటోమొబైల్ రంగ నిపుణులు చెబుతున్నారు. సుదీర్ఘకాలంగా ద్విచక్ర వాహనాల రంగంలో మొదటి వరుసలో ఉన్న హీరో మోటో కార్ప్.. రెండో స్థానానికి పడిపోయిందని జాటో డైనమిక్స్ ప్రెసిడెంట్ రవి భాటియా చెప్పారు. పండుగల సీజన్ నేపథ్యంలో హీరో మోటో కార్ప్ రికవరీ దిశగా అడుగులేస్తున్నదన్నారు. రూరల్, అర్బన్ మార్కెట్లలో డిమాండ్ ద్విచక్ర వాహనాల మార్కెట్లో కీలక పాత్ర పోషిస్తుందని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ శృతి శాబూ చెప్పారు. గ్రామీణ ప్రాంత మార్కెట్లలో పరిస్థితి మెరుగవుతున్నది. పట్టణ మార్కెట్లలో స్కూటర్లతోపాటు మిడ్ నుంచి ప్రీమియం లెవల్ మోటారు సైకిళ్లకు గట్టి డిమాండ్ ఉందన్నారు.

# రోహిత్ శర్మ అన్నీ మరిచిపోతాడు

## స్పోర్ట్స్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు చాలా మతిమరుపు. అతను వస్తువులను ఒక దగ్గర పెడుతాడు.. వాటిని మరచిపోతాడు. చాలా సార్లు టాస్ సమయంలో కూడా ముందుగా బౌలింగ్ ఎంచుకోవాలా లేదా బ్యాటింగ్ ఎంచుకోవాలా అని మర్చిపోతాడు. అయితే 'హిట్ మ్యాన్ 'గా పేరుగాంచిన రోహిత్ గేమ్ ప్లాన్ ను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ మరిచిపోడు. ఈ రహస్యాన్ని టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ బయటపెట్టాడు. రోహిత్ శర్మపై రాథోడ్ ప్రశంసలు కురిపిస్తూ.. గ్రౌండ్?లో అతని వ్యూహం, కెప్టెన్సీ శైలి అద్భుతమని కొనియాడాడు. తరువర్ కోహ్లి పోడ్‌కాస్ట్‌లో రాథోడ్ మాట్లాడుతూ, "జట్టు సమావేశాలు లేదా వ్యూహాలపై ఇంత ఆసక్తిని ఏ కెప్టెన్ లో చూడలేదు. అతను టాస్ సమయంలో బ్యాటింగ్ చేయాలా లేదా బౌలింగ్ చేయాలా నిర్ణయించుకున్న విషయాన్ని మర్చిపోవచ్చు. అతను తన ఫోన్, ఐప్యాడ్‌ను మరచిపోవచ్చు. కానీ తన గేమ్ ప్లాన్‌ను ఎప్పటికీ మర్చిపోడు. అతను చాలా తెలివైనవాడు. చాలా తెలివైన వ్యూహకర్త." అని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ జట్టు వ్యూహంపై ఎక్కువ సమయం కేటాయిస్తాడు. అంతేకాకుండా బౌలర్లు, బ్యాట్స్‌మెన్‌లతో సమావేశాలకు హాజరవుతాడు. బౌలర్లు, బ్యాట్స్‌మెన్‌లతో కూర్చుని వారు ఏమి ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఆటగాళ్లతో చాలా స్నేహపూర్వకంగా ఉంటాడు.. వారితో టైం స్పెండ్ చేస్తాడు." అని రోహిత్ శర్మ గురించి రాథోడ్ చెప్పాడు. అతను బ్యాట్స్‌మెన్‌గా అద్భుతమైన ఆటగాడు కావడమే రోహిత్‌లోని మొదటి గుణం. అతను తన ఆటను బాగా అర్థం చేసుకుంటాడని తాను భావిస్తున్నానని.. అతను ఎప్పుడూ స్పష్టమైన గేమ్ ప్లాన్ కలిగి ఉంటాడని రాథోడ్ పేర్కొన్నాడు. ఇంకా మాట్లాడుతూ, "నాయకుడిగా కూడా ముందు నుండి నాయకత్వం వహించాలి. మిగతా ఆటగాళ్లకు ఇన్స్పిరేషన్ గా ఉండాలంటే మీరు ప్రదర్శన ఇవ్వాలి. రోహిత్ కెప్టెన్ అయినప్పటి నుండి అతను ఎప్పుడూ జట్టును ఆదర్శంగానే నడిపించాడు. ఆటగాళ్లతో రోహిత్ చాలా కనెక్ట్ అయ్యాడు." అని రాథోడ్ చెప్పాడు. కాగా.. రాథోడ్ పదవీకాలం టీ20 ప్రపంచ కప్ 2024తో ముగిసింది.

## తనకు ధోనీ చాలా భద్రత కల్పించాడు



మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల కెప్టెన్సీపై భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. ఈ ముగ్గురు ఆటగాళ్లు జట్టుపై ప్రభావం చూపి ఆటగాళ్లను ఎలా తయారో చేశారో చెప్పాడు. ముగ్గురు కెప్టెన్ల నాయకత్వంలో ఆడిన అతికొద్ది మంది ఆటగాళ్లలో బుమ్రా కూడా ఉన్నాడు. ధోనీ కెప్టెన్సీలో అరంగేట్రం చేసిన బుమ్రా.. కోహ్లీ కెప్టెన్సీలో తనను తాను మెరుగుపరుచుకున్నాడు. అటు.. రోహిత్ నాయకత్వంలో స్వేచ్ఛగా ఆడే స్వేచ్ఛ లభించింది. రోహిత్ కెప్టెన్సీలో బుమ్రా ముంబై ఇండియన్స్‌కు కూడా ఆడిన సంగతి తెలిసిందే. 2011 ప్రపంచ కప్‌తో సహా అనేక చిరస్మరణీయ విజయాలను భారత్‌కు అందించిన ధోనీ కెప్టెన్సీలో బుమ్రా తన అనుభవాలను కూడా పంచుకున్నాడు. తనకు ధోనీ చాలా భద్రత కల్పించాడని తెలిపాడు. అతను తన ప్రవృత్తిపై గొప్ప విశ్వాసాన్ని కలిగి ఉంటాడన్నాడు. ఓవర్ ప్లానింగ్‌ను నమ్మడని చెప్పాడు. ఆ నమ్మకమే అతనిని అంతర్జాతీయ స్థాయిలో రాణించిందని బుమ్రా పేర్కొన్నాడు. ఆటగాళ్లతో భావోద్వేగ స్థాయిలో కనెక్ట్ అవుతాడని.. వారి ఆలోచలను అర్థం చేసుకుంటాడని రోహిత్‌ను ప్రశంసించాడు. రోహిత్ కెప్టెన్సీ గురించి బుమ్రా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బ్యాట్స్‌మెన్ అయినప్పటికీ బౌలర్ల పట్ల సానుభూతి చూపే అతికొద్ది మంది కెప్టెన్లలో రోహిత్ ఒకడని అన్నాడు. రోహిత్ రిజిడ్ కాదు, రియాక్ట్ అయ్యేందుకు సిద్ధంగా ఉంటాడని తెలిపాడు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత కూడా జట్టు ఫిట్‌నెస్ ప్రమాణాలను మార్చడానికి.. తన నాయకత్వ ఉనికిని కొనసాగిస్తునందుకు కోహ్లీని బుమ్రా కొనియాడాడు. విరాట్ శక్తివంతంగా, ఉద్వేగభరితంగా, దూకుడుగా ఉంటాడని బుమ్రా చెప్పాడు. కోహ్లీ ఇప్పుడు కెప్టెన్ కాదు కానీ.. ఇప్పటికీ నాయకుడిగా కొనసాగుతున్నాడని బుమ్రా తెలిపాడు. బుమ్రా భారత టెస్ట్, టీ20 జట్లకు కూడా కెప్టెన్‌గా వ్యవహరించాడు. బౌలర్‌లకు ప్రత్యేకమైన నాయకత్వ సామర్థ్యాలు ఉన్నాయని తన నమ్మకాన్ని వ్యక్తం చేశాడు. తన కెప్టెన్సీ గురించి బుమ్రా మాట్లాడుతూ.. 'బౌలర్లు తెలివైనవారని నేను భావిస్తున్నాను. ఎందుకంటే వారు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేస్తారు. మనం మ్యాచ్‌లు ఓడిపోయినప్పుడు సాధారణంగా బ్యాట్స్‌మెన్‌పై నిందలు వేస్తారు. కాబట్టి ఇది కష్టమైన పని. కపిల్ దేవ్, ఇమ్రాన్ ఖాన్, వసీం అక్రమ్ మరియు వకార్ యూనిస్ వంటి కెప్టెన్లు కూడా బౌలర్లేనని తెలిపాడు. కపిల్ దేవ్ భారత్ కు ప్రపంచకప్ అందించాడు అని అన్నాడు. ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్‌కు ప్రపంచకప్ అందించాడు. అందుకే బౌలర్లు తెలివైనవారని జస్ప్రీత్ బుమ్రా చెప్పాడు.

# విధ్వంసకర శతకంతో విరుచుకుపడిన కరుణ్ నాయర్



మహారాజా ట్రోఫీ కేఎస్‌సీఏ టీ20 టోర్నీలో భాగంగా మంగళూరు డ్రాగన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మైసూర్ వారియర్స్ కెప్టెన్, టీమిండియా ట్రిపుల్ సెంచరీ హీరో కరుణ్ నాయర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ మ్యాచ్‌లో కరుణ్ విధ్వంసకర శతకంతో విరుచుకుపడ్డాడు. కరుణ్ తన శతకాన్ని కేవలం 43 బంతుల్లో 10 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో ఓవరాల్‌గా 48 బంతులు ఎదుర్కొన్న కరుణ్.. 13 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 124 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన మైసూర్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 226 పరుగుల భారీ స్కోర్ చేసింది. వారియర్స్ ఇన్నింగ్స్‌లో కరుణ్ మినహా ఎవరూ పెద్దగా రాణించలేదు.
టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తనయుడు సమిత్ ద్రవిడ్ 16, అజిత్ కార్తీక్ 11, కార్తీక్ 23, సుమిత్ కుమార్ 15 పరుగులు చేశారు. అఖర్లో బ్యాటింగ్‌కు దిగిన మనోజ్ భాంగడే 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 31 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. డ్రాగన్స్ బౌలర్లలో అభిలాష్ షెట్టి 2 వికెట్లు పడగొట్టగా.. నిశ్చిత్ రావు, దర్శన్ తలో వికెట్ దక్కించుకున్నారు. వారియర్స్ ఇన్నింగ్స్ అనంతరం వర్షం మొదలు కావడంతో వీజేడీ పద్దతిన డ్రాగన్స్ లక్ష్యాన్ని 14 ఓవర్లలో 166 పరుగులుగా నిర్ధారించారు. 14 ఓవర్లలో 166 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన డ్రాగన్స్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేకపోయింది. ఆ జట్టు ఆటగాళ్లలో నికిన్ జోస్ (32), కృష్ణమూర్తి సిద్ధార్థ్ (50), రోహన్ పాటిల్ (12), దర్శన్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఫలితంగా ఆ జట్టు 14 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 138 పరుగులు మాత్రమే చేయగలిగింది. అజిత్ కార్తీక్, జగదీశ సుచిత్ తలో రెండు వికెట్లు తీసి డ్రాగన్స్‌ను దెబ్బకొట్టారు.






తరంగాలు
Tharangalu Daily News Paper

## సౌత్‌లో ప్రయోగాలు చేస్తున్న జాన్వీ కపూర్




ప్రజెంట్ సౌత్ మీద ఫోకస్ చేస్తున్న జాన్వీ కపూర్, నార్త్‌లో ఇంత వరకు చేయని ప్రయోగాలు దక్షిణాదిలో చేసేందుకు రెడీ అవుతున్నారు. నార్త్‌లో నటిగా మంచి పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ అన్న ట్యాగ్ మాత్రం పొందలేకపోయారు. అందుకే సౌత్‌లో ఆ క్రెడిట్ కోసం కష్టపడుతున్నారు జాన్వీ. త్వరలో దేవరకు జోడిగా సౌత్ ఆడియన్స్‌ను పలకరించబోతున్నారు జూనియర్ శ్రీదేవి జాన్వీ కపూర్. ఈ సినిమాలో పల్లెటూరి అమ్మాయిగా డిఫరెంట్ రోల్ ప్లే చేస్తున్నారు. విలేజ్ గర్ల్ క్యారెక్టరే అయినా గ్లామర్ యాంగిల్ మాత్రం మిస్ అవ్వకుండా జాగ్రత్త పడుతున్నారు. దేవర సెట్స్ మీద ఉండగానే రామ్ చరణ్‌కు జోడీగా నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు ఈ బ్యూటీ. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో జాన్వీ లుక్‌కు సంబంధించిన న్యూస్ ఫిలిం సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. ఆర్సీ 16లో జాన్వీ డీ గ్లామరస్ లుక్‌లో కనిపించబోతున్నారట. ఆల్రెడీ లుక్ టెస్ట్ కూడా పూర్తి చేసిన బుచ్చిబాబు, ఆడియన్స్‌కు షాక్ ఇచ్చే రేంజ్‌లో జాన్వీ గెటప్‌ను ప్లాన్ చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఈ రెండు సినిమాలతో సౌత్‌లో సెటిల్ అవ్వటమే కాదు, పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ హీరోయిన్ ట్యాగ్ సాధించేందుకు కష్టపడుతున్నారు జాన్వీ

# ఓజిలో భాగస్వామ్యం కావడం అదృష్టం

## హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్

ప్రముఖ కథానాయకుడు పవన్ కల్యాణ్ నటిస్తోన్న చిత్రం 'ఓజీ' ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ సుజీత్ దర్శకత్వంలో రానుంది. ఇందులో పవన్ సరసన ప్రియాంక అరుల్ మోహన్ కనిపించనున్నారు. తాజాగా 'సరిపోదా శనివారం' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రియాంక మాట్లాడుతూ 'ఓజీ' అవకాశం గురించి పంచుకున్నారు. 'ఓజీ లాంటి గొప్ప కథలో భాగం కావడం, పవన్ సర్ పక్కన నటించడం నా అదృష్టం. ఆ అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు. పవన్ కల్యాణ్, నాని ఇద్దరూ క్రియేటివ్‌గా ఉంటారు. నాని సినిమాల గురించి ఎప్పుడూ కలలు కంటారు. పవన్ ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచిస్తుంటారు' అని ప్రియాంక చెప్పారు. పవన్ కల్యాణ్ ప్రజల్లోకి వెళ్లడం కోసమే సినిమాల్లోకి వచ్చారేమో అనిపిస్తుంటుందని హీరో నాని అన్నారు. ఇక తాజాగా 'ఓజీ' గురించి హరీశ్ శంకర్ కూడా మాట్లాడారు. 'ఓజీ' టీజర్ చూసి ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. దానికి తమన్ అందించిన సంగీతం మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. వీళ్లిద్దరూ 'ఓజీ' గురించి చెప్పడంతో ఎక్స్‌లో ఈ హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. ఈ సినిమా విషయానికొస్తే.. ముంబయి - జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతోంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అర్జున్ దాస్, వెంకట్, శ్రియారెడ్డి తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. దీని గ్లింప్స్‌కు భారీ స్పందన వచ్చిన విషయం తెలిసిందే.





## ప్రభాస్‌తో సినిమాతో స్టార్ స్టేటస్

### ఇప్పుడంతా ఇమ్మాన్వీ ఇస్మాయిల్ కోసం సర్చ్


ప్రభాస్ పక్కన కథానాయికగా కొత్తమ్మాయి అనగానే, సోషల్‌మీడియా ఫోకస్ అంతా ప్రస్తుతం ఇమాన్వీ ఇస్మాయిల్ పైనే. అసలు ఈ అమ్మాయి ఎవరు.. ఎక్కడ్నుంచొచ్చింది? అంటూ ఆరాలు మొదలయ్యాయి. ప్రభాస్ పుణ్యమా అని రాత్రికి రాత్రి ఈ అమ్మాయి స్టేటస్ మారిపోయింది. తన ఇన్‌స్టాలో ఏకంగా లక్షమంది ఫాలోవర్లు ఒక్కరోజులో పెరిగిపోయారు. శంఖంలో పోస్తేనే కదా తీర్థం అన్నట్టు, ప్రభాస్ పక్కన హీరోయిన్ అనగానే స్టార్ అయి కూర్చుంది ఇమాన్వీ. బడా నిర్మాతలంతా ప్రభాస్ సినిమా తర్వాత తమ సినిమాల్లో ఈ అమ్మాయిని నటింపజేయడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారట. అయితే.. మైత్రీ మూవీమేకర్స్ వాళ్లు మాత్రం తమ సంస్థలో ముందు మూడు సినిమాలు చేసేంతవరకూ ఇతర సినిమాలు ఒప్పుకో కూడదని కండీషన్ పెట్టారట ఈ ముద్దుగుమ్మకు. అంతేకాదు, దర్శకుడు అను రాఘవపూడి కూడా తన సినిమా పూర్తయ్యేంత వరకూ మరో సినిమా చేయడానికి వీల్లేదని షరతు విధించార ప్రభాస్‌తో ఆయన చేసే సినిమాకు కథానాయిక ఎవరైనా సరే, బల్క్ డేట్లు తనకు అవసరమట. పిలిచినప్పుడల్లా సెట్‌కి రావాల్సి ఉంటుందట. అందుకే బిజీ కథానాయికలను పక్కనపెట్టి ఇమాన్వీని తీసుకున్నారట అను రాఘవపూడి. ఏదేమైనా ఈ అందాలభామ రొట్టె విరిగి నేతిలో పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఒకే రోజు రెండు సినిమాలతో రాబోతున్న రష్మిక..

స్టార్ హీరోయిన్ రష్మిక ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు ఇప్పుడు పాన్ ఇండియా స్టార్. తెలుగు, తమిళ్ తో పాటు ఇప్పుడు హిందీలోనూ రాణిస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా తర్వాత రష్మిక రేంజ్ పెరిగిపోయింది. ఆమె క్రేజ్ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు పెరిగిపోయింది. దాంతో ఇప్పుడు ఈ చిన్నదానికి బాలీవుడ్ నుంచి కూడా క్రేజీ ఆఫర్స్ వస్తున్నాయి. ఇటీవలే అక్కడ యానిమల్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే అక్కడ రెండు మూడు సినిమాలు కూడా చేసింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ నటించిన రెండు సినిమాలు ఒకే రోజు థియేటర్స్ లో సందడి చేయనున్నాయి. ఒకే హీరోయిన్ నటించిన రెండు సినిమా ఒకే రోజు రిలీజ్ అవడం అనేది సినీ ఇండస్ట్రీలో అరుదుగా జరుగుతుంది. ఆ మధ్య శ్రుతిహాసన్ నటించిన వీరసింహారెడ్డి , వాల్తేరు వీరయ్య సినిమాలు ఒక్క రోజు గ్యాప్ లో రిలీజ్ అయ్యాయి. కానీ ఇప్పుడు రష్మిక నటించిన సినిమాలు ఒకే రోజు రాబోతున్నాయి. రష్మిక మందన్నకు బాలీవుడ్‌లో మంచి డిమాండ్ క్రియేట్ అయ్యింది. ఇప్పుడు విక్కీ కౌశల్‌తో రష్మిక నటిస్తున్న 'ఛావ' సినిమా టీజర్ రీసెంట్ గా విడుదలైంది. ఇందులో చారిత్రక కథాంశం ఉంది. ఈ టీజర్‌ను షేర్ చేసిన హీరో విక్కీ కౌశల్ విడుదల తేదీ గురించి సమాచారం ఇచ్చాడు. డిసెంబర్ 6న 'ఛావ' చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపాడు విక్కీ. ఈ సినిమా ఛత్రపతి శివాజీ జీవిత కథతో తెరకెక్కుతోంది. అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటించిన 'పుష్ప 2' కూడా అదే రోజు అంటే డిసెంబర్ 6న విడుదల కానుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఆగస్టు 15న ఈ సినిమావిడుదల కావాల్సింది. కానీ పెండింగ్ పనుల కారణంగా విడుదల తేదీని డిసెంబర్ 6కి వాయిదా వేశారు. ఇప్పుడు 'ఛావ' కూడా అదే తేదీన విడుదల కానుంది. అల్లు అర్జున్, రష్మిక నటించిన పుష్ప సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈసినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతోంది. ఈ సినిమా కోసం అభిమానులంతా ఈ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతోంది.



## తల్వార్ మొదలైంది




యువహీరో ఆకాశ్ నటిస్తున్న యాక్షన్ ఎంటైర్టైనర్ 'తల్వార్'. కాశీ పరశురామ్ దర్శకుడు. ఇ.ఎల్.వి.భాస్కర్ నిర్మాత. ఈ చిత్రం షూటింగ్ సోమవారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి స్టార్ రైటర్ విజయేంద్రప్రసాద్ క్లాప్ ఇవ్వగా, డైరెక్టర్ కె.ఎస్.రవీంద్ర(బాబీ) కెమెరా స్విచాన్ చేశారు. హీరో కార్తికేయ స్క్రిప్ట్‌ని దర్శకుడికి అందజేశారు. 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. సినిమా బాగా రావాలని, మంచి విజయం సాధించాలని అతిథులందరూ ఆకాంక్షించారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని, యాక్షన్ ఎంటైర్టైనర్స్‌లో ఇదో వినూత్న ప్రయోగమని, మిగతా వివరాలు త్వరలో తెలియజేస్తామని దర్శకుడు చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: త్రిలోక్ సిద్ధు, సంగీతం: కేశవకిరణ్, నిర్మాణం: వార్నిక్ స్టూడియోస్.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com